# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 26 ఆగస్టు 2024 | పేజీలు 8





# వ్యర్థాల డంపింగ్‌పై పోలీసుల కొరడా..


# టిప్పర్‌కి రూ.10వేల జరిమానా

## ప్రభుత్వ భూముల్లో భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్ వాహనాలకు ఫైన్ విధింపు..

- శుక్రవారం(23న) టిప్పర్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా 5 టిప్పర్‌లు పట్టుకున్న బాచుపల్లి పోలీసులు..
- పియస్‌లో ఉంచిన ఐదు టిప్పర్ లారీలకు రూ.10 వేల చొప్పున రూ.50 వేలు జరిమానా..
- తాజాగా శనివారం మిథిలా నగర్‌లో మరో 3 టిప్పర్‌లు సీజ్ చేసి జరిమానా..
- పోలీసుల లెక్క అధికారులూ కఠినంగా వ్యవహరిస్తే ప్రభుత్వ భూములు సేఫ్ అంటున్న ప్రజలు..!

ప్రభుత్వ భూములతో పాటు, చెరువులు,కుంటలు, గొలుసుకట్టు కాలువలు మానవ మనుగడలో భాగమైనవి.. అలాంటి వాటిని పరిరక్షించేందుకు, ప్రత్యేక అధికారాలు కల్పించి.. రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ శాఖలకు అప్పగించినా రక్షించలేక పోతున్నారు.. అందుకు సిఫార్సులే కారణమని చెప్పవచ్చు.. ఒక్కోసారి హైకోర్టు ఉత్తర్వులను కూడా బేఖాతర్ చేసిన ఉదంతాలు చూస్తున్నం.. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు..! అధికారపార్టీ నేతలు చెప్పినట్టు అనుకూలంగా వ్యవహరించాలని గతంలో జిల్లాకో నేతకు, అనధికారికంగా అప్పగించారు..! ఈ వ్యవహారం బాచుపల్లి కబ్జాలో ఓ తెలుగు చానల్‌లో వైరల్‌గా మారిన న్యూస్ తెలిసిందే.. జవాబుదారీగా ఉండాల్సిన యంత్రాంగం, బాధ్యతా రహితంగా..! ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలకు వదిలేసి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న తరుణంలో ఆపద్బాంధవుడి లెక్కన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనతో "ఆపరేషన్ హైడ్రా" ఎంట్రీ కొందరు అవినీతి అధికారులకు చెక్‌పెట్టేందుకే అంటూ సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.. చెరువులు పరిరక్షించాలని, గండిపేటలో నేడు "హైడ్రా"కు మద్దతుగా ర్యాలీ తీసే స్థాయికి,ప్రజల మన్ననలు పొందుతున్న హైడ్రా తెలంగాణ రాష్ట్రానికి పాశు పతాస్త్రంగా కాపాలగా ఉంది.. హ్యాట్సప్ సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ ఐపీఎస్ అంటూ అభినందనలు తెలియజేస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 25:



మిథిలా నగర్‌లో శనివారం పట్టుబడిన మరో టిప్పర్..

-2లో



శనివారం మిథిలా నగర్‌లో పట్టుబడిన వ్యర్థాల డంపింగ్ వాహనాలు..



# "హైడ్రా"కు.. ఆదరణ

## మద్దతుగా గండిపేటలో భారీ ర్యాలీ..




- జంట జలాశయాలతో పాటు హైడ్రా పరిధిలో చెరువులు రక్షించడమే ప్రభుత్వ లక్ష్యం..
- లేక్‌వ్యూల పేరుతో చెరువులను చెర బడుతున్న భూ బకాసురులపై హైడ్రా కొరడా..
- పలు కళాశాల విద్యార్థులు, కాలనీ అసోసియేషన్‌లు భారీ ర్యాలీ..
- "హైడ్రా"కు అనుకూలంగా ప్లకార్డ్ ప్రదర్శనలు.. నినాదాలు చేస్తూ ర్యాలీ..
- గండిపేట్, ఉస్మాన్ సాగర్ చారిత్రక ఆనవాళ్ళు ఈ జలాశయాలు అంటూ నినాదాలు..
- వందేళ్ళ భావితరాలకు కానుకగా హైడ్రా అడుగులకు మద్దతు..

-3లో

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 25:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ "హైడ్రా"కు రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది.. ప్రాంతాల వారీగా హైడ్రాకు మంచి మద్దతు లభిస్తుంది.. ఆదివారం గండిపేటలో హైడ్రాకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు.. చెరువులను మనం రక్షించు కుంటేనే తర్వాత మనల్ని చెరువులు కాదుతాయని కళాశాల విద్యార్థులు, గండిపేట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు..

# నిద్రలో ఆలోచించినా భయపడే పరిస్థితి తెస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** డ్రగ్స్ దేశాన్ని నాశనం చేస్తోందని, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత ఆగం అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నుండి యువతను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇకపై డ్రగ్స్, గంజాయి గురించి నిద్రలో ఆలోచించినా భయపడే పరిస్థితి తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మూలాలను ఒక్కొక్కటిగా ఏరివేస్తున్నామని అన్నారు. ఆదివారం గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్-శాంతి సరోవర్ ద్వి దశాబ్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చీఫ్ గెస్ట్?గా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ..

-2లో

# టీ-టీడీపీ కమిటీలన్నీ రద్దు..

## సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్?లో ఘన విజయం సాధించి అధికారం దక్కించుకున్న టీడీపీ చీఫ్ చంద్రబాబు.. తెలంగాణలోనూ తెలుగు దేశం పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. గ్రౌండ్ లెవల్లో మళ్లీ టీడీపీని పటిష్టం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇవాళ (ఆదివారం) హైదరాబాద్?లోని ఎన్టీఆర్ భవన్?లో టీటీడీపీ నేతలతో బాబు భేటీ అయ్యారు. టీడీపీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడి ఎంపిక, సభ్యత్వ నమోదు, పంచాయతీ

-3లో



# వ్యర్థాల డంపింగ్‌పై పోలీసుల కొరడా.. టిప్పర్‌కి రూ.10వేల జరిమానా..




శుక్రవారం సీజ్ చేసిన టిప్పర్ వాహనాలు..







**స్థానికుల ఫిర్యాదుతో పోలీసులకు పట్టుబడితేనే సీజర్‌లు, జరిమానాలు విధిస్తారా..? సంబంధిత అధికారుల పర్యవేక్షణా బాధ్యత ఎందుకు లేదు.. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌లు, కబ్జాలపై పత్రికల్లో వస్తేనే పట్టించుకుంటారా..! మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, ప్రభుత్వ భూముల్లో అక్రమ డంపింగ్‌లపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.. బౌరంపేట్ సర్వే నెంబర్ 472 దిల్ సంస్థకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో వేలాది టిప్పర్‌ల మట్టి నింపింది ఎవరో రెవెన్యూ అధికారులకు తెలియదా..? నిజాంపేట్ సర్వే నెం.186 ప్రభుత్వ స్థలంలో బిల్డింగ్ వ్యర్థాలను డంపింగ్ చేసేది ఎవరో రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు తెలియదా..? మిథిలా నగర్ పక్కన ఖాళీగా ఉన్నది సర్వే నెంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ సంస్థకి కేటాయించిన ప్రభుత్వ భూమిలో, మట్టి నింపుతున్నది ఎవరో సంబంధిత అధికారుల దృష్టిలో లేదంటారా..?**

-

మొదటి పేజి తరువాయి

ఈనెల 22న అర్ధరాత్రి, తెల్లవారితే శుక్రవారం అనగా, బాచుపల్లి మండలం నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమీపంలో.. సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణాల వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న విషయాన్ని..! పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో, బాచుపల్లి పోలీసులు స్పందించారు.. గురువారం రాత్రి కాపు కాసిన పోలీసులు.. శుక్రవారం ఉదయం వరకు 5 టిప్పర్ లారీలను అదుపులోకి తీసుకుని, బాచుపల్లి పియస్‌కి తరలించిన విషయం అందరికీ తెలిసిందే.. ఈ వ్యవహారంలో పలువురు నేతలు ఉన్నట్లు బీజేపీ నాయకులు ఆరోపించారు.. గాజులరామారం, కైసర్ నగర్ ప్రాంతాల నుండి, డిమాలిషన్ చేసిన రూముల వ్యర్థాలను టిప్పర్‌ల ద్వారా తరలించి గుంతలుగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో మట్టి నింపి కబ్జాలకు సులువైన మార్గాన్ని వేస్తున్నట్లు ఆరోపించారు.. 2024 ఆగష్టు 24 శనివారం అర్ధరాత్రి మిథిలా నగర సమీపంలోని ఖాళీ ప్రదేశంలో టిప్పర్లతో భవన నిర్మాణ వెస్టేజ్‌తో పాటు, పెద్ద పెద్ద బండ రాళ్లు డంప్ చేస్తూ కాలుష్యాన్ని వెదజల్లేందుకు..! ఉపయోగిస్తున్న ప్రమాదకర టిప్పర్‌లతో స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని వచ్చిన ఫిర్యాదులతో..! శనివారం బాచుపల్లి పోలీసులు 3 టిప్పర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు, జరిమానా విధింపు నిమిత్తం నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు అప్పగించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. అదేవిధంగా శుక్రవారం నిజాంపేట్‌లో పట్టుబడిన 5 టిప్పర్ లను పట్టుకొని రూ.50 వేలు జరిమానాను,ం

మున్సిపల్ అధికారులచే విధించామని తెలిపారు.. మరోసారి వ్యర్థాలు డంపింగ్ చేయకుండా, మొదటి తప్పు కింద..! సదరు టిప్పర్ లారీల యజమానులకి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించినట్లు తెలిపారు.. అయినప్పటికీ మళ్ళీ ఇదే తరహాలో అక్రమ డంపింగులకి పాల్పడితే..! కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు హెచ్చరించారు..



మిథిలా నగర్ పక్కనే సర్వే నెం.307 ప్రభుత్వ భూమిలో ఈ వెంచర్.. ఫైల్ ఫోటో..

# నిద్రలో ఆలోచించినా భయపడే పరిస్థితి తెస్తాం

- మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన రూ.2 లక్షలు రుణమాఫీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిదన్నారు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాజ్యం సంతోషంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు సీఎం రేవంత్. మాది రైతు ప్రభుత్వం అని నిరూపించుకోవడానికి ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ

చేశామని గుర్తు చేశారు. రైతులన్ని రుణవిముక్తుల్ని చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండొద్దనేదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

# "హైడ్రా"కు.. ఆదరణ..






## హైడ్రాకు కృతజ్ఞతలు..

రాజకియా నాయకులు చెరువులను మింగేయాలనే చూస్తున్నారని..! మానవాళి మనుగడకు అవసరమైన చెరువులు రక్షించుకోవడానికి..! ప్రతిఒక్కరూ కృషిచేయాలని గండిపేట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైడ్రాకు మద్దతుగా గండిపేట చెరువుపై అవగాహన సదస్సు నిర్వహించారు.. చెరువు చుట్టూ ఏర్పడిన అక్రమాలను తొలగించేందుకు, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి వారు కృతజ్ఞతలు తేలిపారు..

## పదేళ్ళలో అంతరించి పోయిన చెరువులు..

గత పదేళ్ళుగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ చుట్టుపక్కల ప్రాంతంలో చాలా భూములు ఉండేటివని.. చెరువుల పక్కన లేక్వ్యూల పేరుతో బహుళ అంతస్తులు నిర్మించి, చెరువులను కలుషితం చేస్తున్నారని అన్నారు.. దీంతో నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, ఏర్పడుతుందని..! ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెదిరింపులకు వెనకడుగు వేయకుండా హైడ్రాను ముందుకు నడిపించాలని కోరారు.. భవిష్యత్ తరాల కోసం ఆలోచించి పర్యావరణాన్ని కాపాడటం కోసం ఈప్రభుత్వం హైడ్రా ఆపరేషన్ ఎంతో అద్భుతంగా ఉందన్నారు.. గతం ప్రభుత్వం హయాంలో రాజకీయ నాయకులు అండదండలతో ఎంతోమంది ప్రజాప్రతినిధులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, గండిపేట ప్రాంతంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలిసాయని ఆరోపించారు.. ప్రస్తుతం హైడ్రా పేరు చెప్తేనే ఇప్పుడు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఇది ఇలాగే కొనసాగాలని కోరారు.. ఆపరేషన్ హైడ్రాతో వేల ఎకరాలు రక్షింపబడటం ఆనందంగా ఉందని తెలిపారు.

- మొదటి పేజి తరువాయి

చారిత్రక ఆనవాళ్ళుగా ఉన్న జంట జలాశయాలు గండిపేట్, ఉస్మాన్ సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో రాజకీయ అండదండలతో అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు ల.. ఒకప్పుడు ప్రజల భాగుకోరి నేతలు పనిచేశారని..! ప్రస్తుత పరిస్థితుల్లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలే లక్ష్యంగా కొందరు నేతలు కబ్జాలకు పాల్పడుతున్నారని గండిపేట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు..

# టీ-టీడీపీ కమిటీలన్నీ రద్దు..

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో పోటీకి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ తెలుగు దేశం నేతలతో చర్చించారు. ఈ భేటీలో చంద్ర బాబు మరో సంచలన నిర్ణయం తీసుకు న్నారు. ప్రస్తుతం ఉన్న టీటీడీపీ కమిటీల న్నీ రద్దు చేస్తున్నట్లు ప్రకటిం చారు. భేటీ అనంతరం బాబు మాట్లాడు తూ.. టీటీడీకి చెందిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే టీటీడీపీ అధ్యక్షుడి ఎంపికతో పాటు నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆన్ లైన్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నేతలకు దిశానిర్ధేశం చేశారు. సభ్యత్వ నమోదుపై సీరియస్ గా ఫోకస్ పెట్టాలని ఆదేశిం చారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించిన వారికి పార్టీ పదవుల్లో ప్రాధా న్యత ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. యువ రక్తానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించామ ని.. అది మీ అందరి అభిమానంతోనే అది సాధ్యమైందన్నారు. 40 ఏళ్లుగా తెలుగు వారు నన్ను ఆదరించారని.. వాళ్ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఎప్పటికీ వారి కోసం పని చేస్తోందని మాటిచ్చారు. 2047లో భారత్ స్వాతంత్రం సాధించి 100 ఏళ్ల అవుతోం దని.. అప్పటి వరకు ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో ఉండాలని.. అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఇకపై తెలంగాణ మీద మరింత ఫోకస్ పెడతానని.. 15 రోజులకు ఒకసారి ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నిస్తానని.. అందరిని కలిసి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు.

# కాలనీల సమస్యలు తప్పక పరిష్కరిస్తా






**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 25** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని పరిమళ నగర్ లో పరిమళ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ మరియు సి సి కెమెరాల ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఎస్సై సుధాకర్ రెడ్డి మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు గణపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సీనియర్ నాయకురాలు, మనెమ్మా మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి రహీమ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న జన విజ్ఞాన వేదిక కు అభినందనలు





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ,ఆగస్టు 25** పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడం సంతోషకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా మండలం కమిటీ ఆధ్వర్యంలో చక్రిపురంలోని "శ్రీ చక్రి విద్యా నికేతన్" స్కూల్ లో ప్రతినెల నిర్వహిస్తున్న బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జెవివి రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక ను అభినందించారు. ఇలాంటి వైద్య శిబిరాల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా లేకపోయినా, ప్రస్తుతం నేను ఎమ్మెల్యేగా ఉన్నా, నా వంతు సహకారం, ఎల్లప్పుడూ జన విజ్ఞాన వేదికకు ఉంటుందని అన్నారు. వైద్య శిబిరంలో నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, వాలంటీర్లను అభినందించి. అనంతరం వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరానికి తన వంతు సహాయ సహకారం అందిస్తూ, ఎంతోమంది ఎంబిబిఎస్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నీట్ 2024 వైద్య విద్య ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 4924 ర్యాంక్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 93వ ర్యాంక్ సాధించి, అత్యున్నత ప్రదర్శన కనబరిచిన నాగార్జున నగర్ కాలనీకి చెందిన పిట్టల నాగరాజు, శశికళ దంపతుల కుమార్తె అయిన పిట్టల సంజనని ఘనంగా సన్మానించి, తమ వంతుగా ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అంతకుముందు వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పిట్టల నాగరాజు, కోశాధికారి జెన్ని, మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రామారావు, మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివగౌడ్, వేమూరి మహేష్ గౌడ్, జన విజ్ఞాన వేదిక నాయకులు సోమయ్యాచారి, అందాలి, దుర్గాచారి, వెంకయ్య, జి.కరుణాకర్ రెడ్డి, నాగేశ్వర రావు, వెంకట్రామయ్య, శివప్రసాద్, శివ శంకర్ రెడ్డి, శ్రవణ్, మధుసూదన్, ఎంఎల్ చౌదరి, వెంకటరమణ, శేషు, స్పందన, సంజన, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సిహెచ్ వరప్రసాద్, చందన్ రాజు, ఉదయ భాస్కర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చౌకైన 30 రోజుల ప్లాన్‌ను ప్రకటించిన బీఎస్ఎన్ఎల్... బెనిఫిట్స్ అదుర్స్!

### రూ.147కే నెలవారీ ప్లాన్ పరిచయం చేసిన ప్రభుత్వరంగ టెలికం కంపెనీ

### అపరిమిత కాలింగ్‌తో నెలకు 10జీబీ డేటా లభ్యం

### జియో, ఎయిర్‌టెల్, వీ కంపెనీలేవీ అందించని ఆకర్షణీయ ప్లాన్ ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రైవేటు టెలికం కంపెనీలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వీ (వొడాఫోన్-ఐడియా) టారీఫ్ రేట్లను గణనీయంగా పెంచిన నేపథ్యంలో... ప్రభుత్వరంగ టెలికం ఆపరేటర్ బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఆఫర్ల పట్ల ఆకర్షితులవుతున్న కస్టమర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆకర్షణీయమైన ఆఫర్లు ఉండడంతో చాలా మంది కస్టమర్లు బీఎస్ఎన్ఎల్‌లోకి పోర్ట్ అయ్యారంటూ కథనాలు కూడా వెలువడుతున్నాయి. ముఖ్యంగా నెలవారీగా చౌకైన ప్లాన్లను అన్వేషిస్తున్న కస్టమర్లే లక్ష్యంగా బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఆకర్షణీయమైన 30 రోజుల ప్లాన్‌ను పరిచయం చేసింది.




బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఈ సరికొత్త ప్లాన్ ధర రూ.147గా ఉంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ఒక నెలంతా అపరిమిత కాలింగ్ చేసుకోవచ్చు. తక్కువ ఖర్చుతో నెల ప్లాన్‌ను పొందాలనుకునేవారికి ఇది ఆకర్షణీయమైన ఆఫర్‌గా కనిపిస్తోంది. జియో, ఎయిర్‌టెల్, వీ వంటి ప్రముఖ టెలికం కంపెనీలేవీ ఇంత సరసమైన ధరకు 30 రోజుల రీఛార్జ్ ప్లాన్‌ను అందించడం లేదు.

**ఇతర ప్రయోజనాలు ఇవే...**

రూ.147 బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లో వినియోగదారులు అపరిమిత కాలింగ్‌తో పాటు డేటా ప్రయోజనం కూడా పొందొచ్చు. కస్టమర్లకు నెలకు 10జీబీ డేటా లభిస్తుంది. దేశంలో ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత లోకల్, ఎస్టీడీ కాల్స్ చేసుకోవచ్చు. అంతేకాదు బీఎస్ఎన్ఎల్ కాలర్ ట్యూన్ సేవలను కూడా పొందొచ్చు. వినియోగదారులు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా కాలర్ ట్యూన్‌లను సెట్ చేసుకోవచ్చు. పరిమిత డేటాతో అపరిమిత కాలింగ్ కోరుకునేవారికి ఈ ప్లాన్ బాగా నచ్చుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పల్లా అక్రమనిర్మాణాలపై హైడ్రా ఫోకస్..







**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా చర్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఎవరి నిర్మాణాలు ఎప్పుడు కూల్చుతారోనని అక్రమార్కుల్లో టెన్షన్ మొదలైంది.. హైడ్రా చర్యలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. ఫిర్యాదు అందించే ఆలస్యం బుల్డోజర్లతో ప్రత్యక్షమై అక్రమ నిర్మాణాలను నేల మట్టం చేస్తోంది.. ఓ పక్క రాజకీయంగా దుమారం రేగుతున్నా హైడ్రా తన పని చేసుకుంటూ పోతోంది..

%రి%శనివారం సినీ హీరో నాగార్జున కు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేసింది.. దీంతో ఇప్పటివరకు అనేక అక్రమ కట్టడాలను కూల్చివేసింది.. ఇంకా అనేక అక్రమ నిర్మాణాలకు నోటీసులిచ్చింది.. తాజాగా జనగామా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ ఇనిస్టిట్యూషన్లపై ఫోకస్ చేసింది..

నిన్న ఎన్ కన్వెన్షన్ కూల్చి వేసిన హైడ్రా.. తాజాగా అనురాగ్ విద్యా సంస్థలపై ఫోకస్ చేసింది. నాదం చెరువు ఆక్రమించి అనురాగ్ విద్యాసంస్థలను నిర్మించారని జనగామా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై కేసు నమోదు అయింది.

జకీయ నేతల వాద ప్రతివాదనల మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేతను కొనసాగిస్తోంది. ఫిర్యాదు అందిందా.. అంతే..అక్రమ కట్టడాలను నేలమట్ట చేస్తోంది హైడ్రా. ఇంకా ముమ్ముందు రాష్ట్ర వ్యాప్తంగా చెరువులను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసేందుకు రంగం సిద్దమవుతుంది..చెరువుల ఆక్రమణ,అక్రమ నిర్మాణాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు.. హైడ్రా రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఫోకస్ చేస్తుందనేందుకు నిదర్శనం..

# చిత్రపురి కాలనీలో పలు విల్లాలకు నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు నిర్మాణాలకు కమిషనర్ నోటీసులు జారీ చేశారు. చిత్రపురి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పలు విల్లాలకు ఈ నోటీసులు ఇచ్చారు. జీ+1 నిర్మాణానికి అనుమతులు పొంది జీ+2 నిర్మించారని నోటీసుల్లో పేర్కొన్నారు. దీనికి 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకుంటే కూల్చివేతలు చేపడతామని హెచ్చరించారు. చిత్రపురి కాలనీలో జీవో 658 కి విరుద్ధంగా 225 రో హౌస్ లు కట్టినట్లు మున్సిపాలిటీ అధికారులు గుర్తించారు. వాస్తవానికి ఈ విల్లాల నిర్మాణానికి జీ+1 మాత్రమే అనుమతి ఉంది. కాగా, గత పాలక వర్గం తప్పుడు నిర్ణయం వల్ల చిత్రపురి సొసైటీకి సుమారు 50 కోట్ల నష్టం జరిగిందని ఫిర్యాదులు అందాయి. దీంతో అవకతవకల విషయం తేల్చేందుకు మణికొండ మున్సిపల్ కమిషనర్ తాజాగా నోటీసులు జారీ చేశారు.

# తెలంగాణలో వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించండి:






**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. లోకల్ బాడీ ఎలక్షన్స్ తొందరగా నిర్వహించకపోతే కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోతాయని అన్నారు. సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం రఘునందన్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వ ప్రతినిధులు ఢిల్లీకి వెళ్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో డెంగీ కేసులు విపరీతంగా పెరిగి పోయాయని.. వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి ఆసుపత్రులను సందర్శించాలని డిమాండ్ చేశారు.

ఇక, చెరువులు కబ్జా చేస్తే ఎవరిపైనైనా చర్యలు తీసుకోండి కానీ.. హైడ్రా పేరుతో అసలు విషయం పక్కకు పోతుందని అన్నారు. కాగా, తెలంగాణలో పంచాయతీ పాలక వర్గాల పాలన జనవరితో ముగిసింది. అప్పటి నుండి గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం పోస్ట్ పోన్ చేసింది. పంచాయతీ పాలన ముగిసి దాదాపు 7 నెలలు కావడంతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది.

## గత 9 నెలలుగా నాపై వేధింపులు పెరిగాయి: పల్లా రాజేశ్వర్ రెడ్డి

అనురాగ్ వర్సిటీ నిర్మాణాలు అక్రమం అంటూ పల్లాపై ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు నమోదు

వ్యక్తిగతంగా తనపై ప్రభుత్వం దాడి చేస్తోందన్న పల్లా



**హైదరాబాద్ పెన్ పవర్:**అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణాల విషయంలో తనపై కేసు నమోదు కావడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. వ్యక్తిగతంగా తనపై ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. గత 9 నెలల నుంచి తనపై వేధింపులు షురూ అవుతున్నాయని తెలిపారు. తాను 25 ఏళ్ల క్రితమే విద్యాసంస్థలు స్థాపించానని వెల్లడించారు. అక్రమ నిర్మాణాలంటూ మెడికల్ కాలేజీని కూల్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ తమకు ఎన్ఓసీ ఇచ్చిందని పల్లా వెల్లడించారు. నా భూమిలో మాత్రమే నిర్మాణాలు చేశాం... కబ్జా చేసినట్టు నిరూపిస్తే కూల్చడానికి సిద్ధం అని స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే తనపై ఆరోపణలు చేస్తున్నారని, తమ మెడికల్ కాలేజీ భవనాలు ప్రభుత్వ భూమిలో ఉన్నాయని తేలితే ఆ భూమిని వదులుకునేందుకు తాను సిద్ధమని అన్నారు.

## రైతు ఆత్మహత్యలు ఉండొద్దనేది ప్రభుత్వ లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రైతుల్ని రుణవిముక్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఒకే విడతలో రైతులకు 31 వేల కోట్లు మాఫీ చేశామని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు ఉండొద్దనేదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. డ్రగ్స్ దేశాన్ని నాశనం చేస్తోందని..డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు చర్యలు చేపట్టామన్నారు సీఎం. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ మార్గంలోనే బ్రహ్మకూమారీస్ నడుస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# మంకీపాక్స్ నిర్ధారణ కిట్ ఉత్పత్తి చేసిన ఏపీ మెడ్‌టెక్

దేశీయంగా తొలి మంకీపాక్స్ టెస్టింగ్ కిట్‌ను రూపొందించిన విశాఖ మెడ్‌టెక్


మంకీపాక్స్ ఆర్టీ పీసీఆర్ కిట్‌లకు అత్యవసర అంగీకారం తెలిపిన ఐసీఎంఆర్, సీడీఎస్‌సీవో

రెండు వారాల్లో మార్కెట్‌లోకి తీసుకువస్తామని చెప్పిన సీఈవో జితేంద్ర శర్మ

**హైదరాబాద్ పెన్ పవర్:**విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనతను సాధించింది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి అవసరమైన అనేక దేశీయ ఉత్పత్తులను అందించిన మెడ్‌టెక్ జోన్ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తొలి ఆర్టీ %-% పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. తమ భాగస్వామ్య ట్రాన్స్‌షియా డయాగ్నస్టిక్స్ ప్రైవేటు లిమిటెడ్‌తో కలిసి ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్‌టీ %-% పీసీఆర్ పేరుతో ఈ కిట్‌ను అభివృద్ధి చేసింది.

ఎంపాక్స్ నిర్ధారణకు దేశీయంగా రూపొందించిన తొలి టెస్టింగ్ కిట్ ఇదేనని శనివారం మెడ్‌టెక్

ప్రకటించింది. ఈ కిట్ కు ఐసీఎంఆర్, సీడీఎస్‌సీవో నుండి అత్యవసర అంగీకారం లభించినట్లు సంస్థ ప్రకటించింది. ఆరోగ్య రంగంలో మన దేశ ప్రతిభకు ఇదే




తార్కాణమని మెడ్‌టెక్ సీఈవో జితేంద్ర శర్మ తెలిపారు. రెండు వారాల్లో ఈ కిట్ ను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# గర్భిణీ పట్ల డాక్టర్ల నిర్లక్ష్యం.. శిశువు మృతి..



**హైదరాబాద్ పెన్ పవర్:**నల్గొండ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో దారుణం జరిగింది. డెలివరీ కోసం వచ్చిన గర్భిణీ పట్ల డాక్టర్లు నిర్లక్ష్యం వహించటంతో శిశువు మరణించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాడ్గులపల్లి మండలం గ్యారకుంట పాలెంకు చెందిన చెరుకుపల్లి శ్రీలత డెలివరీ కోసం జిల్లా ఆస్పత్రితో చేరింది. అయితే, హాస్పిటల్లో డాక్టర్లు పట్టించుకోకపోవడంతో.. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లేందుకు కుటుంబ సభ్యులు శ్రీలతను బయటకు తీసుకెళ్తుండగా.. వారిని ఆస్పత్రి సిబ్బంది అడ్డుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి శ్రీలతను... సిబ్బంది ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లారు. డెలివరీ టైంలో శిశువు మృతి చెందింది. హాస్పిటల్ సిబ్బంది తీరుతోనే శిశువు చనిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు బంధువులు.

మరోవైపు గత గురువారం రాత్రి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఓ గర్భిణి కుర్చీలోనే డెలివరీ అయింది. ఈ ఘటన మరవక ముందే ఇవాళ శిశువు మృతి చెందడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం తీరుపై మండిపడుతున్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు: ప్రధాని మోదీ

## ప్రధాని మోదీ మన్ కీ బాత్ ప్రసంగం హైలెట్స్

## ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం

## మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించిన ప్రధాని మోదీ



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఆకాశవాణి (రేడియో)లో 'మన్ కీ బాత్' ప్రసంగం వినిపించారు. ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వివరించారు.

ఇక, అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళుతోందని అన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా అంతరిక్ష దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారి అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని మోదీ వివరించారు. గతంలో లేని విధంగా ఇప్పుడు స్పేస్ సైన్స్ పట్ల యువత ఆకర్షితమవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రావాలన్న పిలుపుతో యువత నుంచి స్పందన వచ్చిందని, క్రియాశీల రాజకీయాల వైపు యువత మొగ్గుచూపుతోందని ప్రధాని వెల్లడించారు. ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామని, ఆ పిలుపును అందుకుని ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారని వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది ఒక సామాజిక ఉత్సవంగా మారిందని తెలిపారు.

నాడు స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, రాజకీయ నేపథ్యం లేకున్నా స్వాతంత్ర్యం కోసం పోరాడారని వెల్లడించారు. ఇప్పుడు వికసిత భారత్ సాకారానికి కూడా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటాలని మోదీ పిలుపునిచ్చారు.

# మాంసాహారులకు వార్నింగ్.. రెడ్ మీట్ తో మధుమేహ ముప్పు

## అతిగా తింటే అనారోగ్యమే అంటున్న పరిశోధకులు

## గుండె జబ్బులు, క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని హెచ్చరిక

## జీవిత కాలం తగ్గిపోతుందని పలు పరిశోధనలలో వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**మాంసాహార ప్రియులకు.. మరీ ముఖ్యంగా ముక్క లేనిదే ముద్ద దిగదు అనే వారికి చేదువార్త. మేక, గొర్రె, బీఫ్...(రెడ్ మీట్) ఎక్కువగా తీసుకుంటే టైప్ 2 మధుమేహం బారిన పడే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని తాజాగా హార్వర్డ్ సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. రోజూ 28 గ్రాముల ప్రాసెస్డ్ మీట్ (నిల్వ చేసిన మాంసం) తినేవారిలో టైప్ 2 మధుమేహం ముప్పు 15 శాతం పెరుగుతోందని ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రైనాలజీ స్టడీ తేల్చింది. ప్రపంచవ్యాప్తంగా 20 దేశాలలో దాదాపుగా 20 లక్షల మంది పెద్దవారిపై నిర్వహించిన 31 పైగా అధ్యయనాలను, వాటి ఫలితాలను నిశితంగా విశ్లేషించగా ఈ వివరాలు బయటపడ్డాయని సైంటిస్టులు చెప్పారు. వలంటీర్ల రోజువారీ ఆహారపుటలవాట్లు, ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని దాదాపు పదేళ్లకు సంబంధించిన డాటాను విశ్లేషించినట్లు తెలిపారు. ఇందులో పొగతాగడం సహా ఇతరత్రా అలవాట్లు, బీఎంఐ, శారీరక శ్రమ, వంశపారంపర్యంగా వచ్చే మధుమేహం తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

**స్టడీలో ఏం తేలిందంటే..**

రోజూ 50 గ్రాముల ప్రాసెస్డ్ మీట్ తీసుకునేవారికి మధుమేహం ముప్పు 15 శాతం ఎక్కువని, రోజూ 100 గ్రాముల రెడ్ మీట్ తీసుకుంటే ముప్పు 10 శాతం, రోజూ 100 గ్రాముల చికెన్ తీసుకునే వారికి 8 శాతం ఎక్కువని లాన్సెట్ స్టడీలో తేలింది. రెడ్ మీట్, ఇతర జంతువుల మాంసంలో ఎక్కువగా ఉండే హేమ్ ఐరన్ వల్ల టైప్ 2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని హార్వర్డ్ టి.హెచ్.ఛాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనంలో వెల్లడైంది.

**నిపుణులు ఏమంటున్నారంటే..**

ప్రపంచవ్యాప్తంగా మాంసం వాడకం చాలా ఎక్కువ. రకరకాల ఆహార పదార్థాలుగా తయారుచేసుకుని తింటుంటారు. ప్రాసెస్డ్ ఫుడ్ లోనూ మాంసాహారం ఎక్కువగా తీసుకుంటుంటారు. అయితే, అతిగా తీసుకోవడం వల్ల మాంసాహారంతో మంచి కన్నా చెడే ఎక్కువగా జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజుకు ఎంత మాంసం తింటున్నారనే విషయంతో పాటు ఆ మాంసాహారం ఎలా వండారనేది కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. మాంసాహారం వండే క్రమంలో విడుదలయ్యే కొన్ని రకాల రసాయనాలు, హై లెవల్ శాచురేటెడ్ ఫ్యాట్స్ వల్ల శరీరంలో ఇన్సులిన్ నిరోధకత తగ్గిపోతుందని చెబుతున్నారు. ఇది టైప్ 2 మధుమేహానికి దారితీస్తుందని వివరించారు.

# చమురు సంస్థలకు జరిమానా విధించిన స్టాక్ ఎక్ఛేంజ్ లు.. ఎందుకంటే...!

- నిబంధనలు పాటించని చమురు సంస్థలు
- సంస్థల బోర్డుల్లో నిర్దేశిత సంఖ్యలో స్వతంత్ర మహిళా డైరెక్టర్లు లేరంటూ జరిమానా
- డైరెక్టర్ల నియామకం తమ చేతుల్లో ఉండదంటున్న చమురు సంస్థలు



**హైదరాబాద్ పెన్ పవర్:**స్టాక్ ఎక్స్ఛేంజ్ లు దేశంలోని పలు చమురు సంస్థలకు జరిమానా వడ్డించాయి. ఆయా చమురు సంస్థల బోర్డుల్లో నిర్దేశిత సంఖ్యలో స్వతంత్ర మహిళా డైరెక్టర్లు లేకపోవడంతో బీఎస్ఈ, ఎన్ఎస్ఈ జరిమానా వడ్డించాయి. హెచ్ పీసీఎల్, ఐవోసీ, బీపీసీఎల్, గెయిల్, ఎమ్మార్పీఎల్ సంస్థలు జరిమానాకు గురయ్యాయి. ఈ అతిపెద్ద చమురు సంస్థలు ఈ విధంగా జరిమానాకు గురికావడం వరుసగా ఐదోసారి. జూన్ 30తో త్రైమాసికం ముగిసిన నాటికి ఆయా బోర్డుల్లో నిర్దిష్ట సంఖ్యలో మహిళా డైరెక్టర్లను నియమించడంలో విఫలం అయినట్టు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ గుర్తించాయి. ఆయా సంస్థలు తమ బోర్డుల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎంతమంది ఉంటారో, అదే సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లను కలిగి ఉండలని, కనీసం ఒక్క మహిళా డైరెక్టర్ ను అయినా కలిగి ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. అయితే, బోర్డులో డైరెక్టర్ల నియామకం పెట్రోలియం మంత్రిత్వ శాఖ చేతుల్లో ఉంటుందని ఆయా కంపెనీలు పేర్కొన్నాయి. డైరెక్టర్ల నియామకం తమ నియంత్రణలో లేని అంశం అని చెబుతున్నాయి.

# క్రోమ్ బ్రౌజర్లను అప్ డేట్ చేసుకోండి.. సెర్ట్ ఇన్ వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** డెస్క్ టాప్ సిస్టంలో గూగుల్ క్రోమ్ వాడుతున్న వారు వెంటనే క్రోమ్ బ్రౌజర్ ను అప్ డేట్ చేసుకోవాలని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్ ఇన్) సూచించింది. గూగుల్ క్రోమ్ యూజర్ల (డెస్క్ టాప్) కు హై రిస్క్ ఉందని హెచ్చరించింది. పాత బ్రౌజర్ వాడుతున్న కంప్యూటర్ లపై సైబర్ దాడి జరిగే అవకాశం ఉందని చెప్పింది. ఇప్పటికే ఎఫెక్ట్ అయిన సిస్టం ద్వారా రిమోట్ కంట్రోల్ తో దాడి చేయొచ్చని, సిస్టంలోని మీ సెన్సిబుల్ డాటాను యాక్సెస్ చేయవచ్చని పేర్కొంది. లేదా హానికరమైన సాఫ్ట్‌వేర్ ను మీ సిస్టంలో ఇన్‌స్టాల్ చేయవచ్చు, సిస్టమ్‌ను పూర్తిగా షట్ డౌన్ కూడా చేయవచ్చని తెలిపింది. మీ సిస్టంను సేఫ్‌గా ఉంచుకోవడానికి సెర్ట్ ఇన్ పలు సూచనలు చేసింది.

**సెర్ట్ ఇన్ సూచనలు ఇవే..**

క్రోమ్ బ్రౌజర్ ను లేటెస్ట్ వెర్షన్ కు అప్‌డేట్ చేయాలి.

ముందుగా బ్రౌజర్ మెనూకు వెళ్లి 'హెల్ప్', తర్వాత 'ఎబౌట్ గూగుల్ క్రోమ్' సెలక్ట్ చేయాలి.

దీంతో బ్రౌజర్ ఆటోమెటిక్‌గా అప్‌డేట్స్ చెక్ చేసి ఇన్‌స్టాల్ చేస్తుంది.

ఫ్యూచర్లో సైబర్ దాడుల బారిన పడకుండా ఉండాలంటే గూగుల్ క్రోమ్ ఆటోమెటిక్ అప్‌డేట్‌లను ఎనేబుల్ చేయాలి.

బ్రౌజర్ ఎల్లప్పుడూ లేటెస్ట్ సెక్యూరిటీ ప్యాచ్‌లను కలిగి ఉండాలి.

# 70 ఏళ్ల తర్వాత విదేశాలకు మన బ్లాక్ సాల్ట్ రైస్.. అమెరికా, లండన్ లో డిమాండ్ ఎందుకు..?

**హైదరాబాద్ పెన్ పవర్:**బ్లాక్ సాల్ట్ రైస్.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న స్పెషల్ రైస్.. జబర్దస్త్ పోషకాలు..టేస్ట్ కు టేస్ట్ ..సువాసన ఉన్న ఈ నల్ల ఉప్పు బియ్యం అమెరికా, లండన్ కు ఎగుమతికి సిద్దంగా ఉన్నాయి. ఇంతకీ ఈ బ్లాక్ సాల్ట్ రైస్ ఉన్న గొప్పతనం ఏంటీ.. ఎందుకు దేశ విదేశాల్లో వాటికి ఇంత ప్రాధాన్యత ఇస్తున్నారు.? ఈ బ్లాక్ సాల్ట్ రైస్ చరిత్ర, ఉత్పత్తి, ఉపయోగాల గురించి ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం..



బ్లాక్ సాల్ట్ రైస్.. యూపీ ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్..వన్ ప్రాడక్ గా ప్రకటించిన తర్వాత బ్లాక్ సాల్ట్ రైస్ కు డిమాండ్ పెరిగింది. రుచిలోనూ, వాసనలోనూ సాటిలేనివి. పౌష్టికాహారంలో సాధారణ బియ్యం కంటే చాలా శ్రేష్టమైనవి.. యూపీలో వీటిని కాలనమక అని పిలుస్తారు. యూపీ లోని సిద్ధార్థ నగర్ లో వీటి పుట్టుక, చరిత్ర మొదలైంది. యోగి ప్రభుత్వం ఓడీఓపీ ప్రకటించిన తర్వాత దేశ విదేశాల్లో వీటి క్రేజ్ బాగా పెరిగిపోయింది. బ్లాక్ సాల్ట్ రైస్ సాగు విస్తీర్ణం, దిగుబడి కూడా బాగా పెరిగింది.

**మూడేళ్ళలో ఎగుమతులు మూడురెట్లు పెరిగాయి**

2021తో పోలిస్తే బ్లాక్ సాల్ట్ రైస్ ఉత్పత్తి 2024నాటికి మూడు రెట్లు పెరిగింది. పద్మశ్రీ అవార్డు పొందిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఆర్ సి చౌదరి ఆధ్వర్యంలో పీఆర్డీఎఫ్ (పార్టిసిపేటరీ రూరల్ డెవలప్ మెంట్ ఫౌండేషన్ ), గోరఖ్ పూర్ కలసి ఈ పౌష్టికాహారం అయిన బ్లాక్ సాల్ట్ రైస్ ను ఉత్పత్తి చేస్తునన్నారు. గత రెండేళ్లలో సింగపూర్ కు 55 టన్నులు, నేపాల్ కు 10 టన్నుల నల్లఉప్పు బియ్యాన్ని ఎగుమతి చేశారు. ఈ డేటా స్వయంగా 17 డిసెంబర్ 2021న రాజ్యసభలో ప్రకటించబడింది.

వీటితోపాటు దుబాయ్, జర్మనీకి కూడా ఎగుమతి చేశారట.. పీఆర్ డీఎఫ్ కాకుండా అనేక సంస్థలు కూడా నల్ల ఉప్పు బియ్యాన్ని ఎగుమతి చేయడానికి సిద్దమయ్యాయి. రానున్న కాలంలో ఈ బియ్యం డిమాండ్ మరింత పెరగనుంది.

**సాగు విస్తీర్ణం కూడా పెరిగింది..**

2023లో బ్లాక్ సాల్ట్ రైస్ సాగు విస్తీర్ణం దాదాపు 80వేల హెక్టార్లకు పెరిగింది. 2024 నాటికి లక్ష హెక్టార్లకు పెరగనుందంటున్నారు. గణాంకాల ప్రకారం.. గడిచిన ఏడేళ్లలో దాదాపు నాలుగు రెట్లకు సాగు పెరిగింది. 2016లో కేవలం 2200 హెక్టార్లు మాత్రమే ఉండగా.. 2022లో 70వేల హెక్టార్లు.. 2023లో 80వేల హెక్టార్లకు చేరింది. ఇప్పుడు యూపీలోనే కాదు మిగతా రాష్ట్రాల్లో కూడా బ్లాక్ సాల్ట్ రైస్ సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారట.

మిగతా బియ్యం కంటే బ్లాక్ సాల్ట్ రైస్ ఎందుకు మంచివి..

బ్లాక్ సాల్ట్ రైస్ లో బీటా కెరోటిన్ రూపంలో విటమిన్ ఏ లభిస్తుంది.. ఇలా ఏ విటమిన్ లభించే ఏకైక సహాబియ్యం .. నల్ల ఉప్పుబియ్యం. ఇతర బియ్యంతో పోలిస్తే ప్రోటీన్, జింక్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. జింక్ మెదడుకు, ప్రతి వయసులో శరీర అభివృద్ధి తోడ్పడుతుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా((49 నుండి 52%) ఉంది..దీని వల్ల డయాబెటిక్ పేషెంట్లకు ఇతర బియ్యం కంటే చాలా మేలైనవి.

**బ్లాక్ సాల్ట్ రైస్ చరిత్ర**

బ్రిటీష్ పాలన కాలంలో యూపీ ప్రాంతలో ఈ బ్లాక్ సాల్ట్ రైస్ ను ఎక్కువగా పండించేవారట.. బర్డ్ ఘాట్, కాంపియర్ గంజ్, సిద్ధార్థ నగర్ వంటి ప్రాంతాల్లో బ్రిటీష్ వాళ్లకు చెందిన ఫాం హౌజ్ లలో ఈ నల్ల ఉప్పు బియ్యాన్ని సాగు చేసేవారు. నల్ల ఉప్పు రుచి, వాసన గురించి బ్రిటీస్ వారికి బాగా తెలుసు. ఈ లక్ష ణాల కారణంగా నల్ల ఉప్పు బియ్యానికి ఇంగ్లాండ్ లో మంచి ధర పలికేదట. అప్పట్లో ఓడల ద్వారా ఇంగ్లాండ్ కు ఈ బియ్యాన్ని ఎగుమతి చేపేవారు. సుమారు ఏడు దశాబ్దాల తర్వాత అంటే జమీందారీ వ్యవస్థ రద్దు, స్వాతంత్ర్యం అనంతరం ఈ ధోరణి క్రమంగా తగ్గుముఖం పట్టి క్రమంగా ఎగుమతులు ముగిశాయి. అయితే 2024 లో తొలిసారి 5 క్వింటాళ్ల బియ్యాన్ని ఇంగ్లాండ్ , అమెరికాకు ఎగుమతి చేసేందుకు యూపీ సర్కార్ ఏర్పాట్లు చేసింది.

ఎగుమతులు పక్కన పెడితే.. మంచి పోషకాలున్న ఈ బియ్యాన్ని దేశంలోని అన్ని ప్రాంతాల్లో సాగుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుందని.. ఈ బ్లాక్ సాల్ట్ రైస్ గురించి విన్నవారంతా కోరుకుంటున్నారు. వారి కోరిక నెరవేరాలని ఆశిద్దాం..

# ఇప్పటిదాకా కూల్చివేసిన నిర్మాణాలపై తెలంగాణ ప్రభుత్వానికి 'హైడ్రా' నివేదిక

- **ప్రకంపనలు సృష్టిస్తున్న హైడ్రా**
- **అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న వైనం**
- **నిన్న నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత**
- **ఇప్పటిదాకా 18 ప్రాంతాల్లో కూల్చివేతలు జరిపినట్టు నివేదిక**

**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొన్ని రోజులుగా హైదరాబాదులోనూ, నగర శివార్లలోనూ హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ప్రకంపనలు సృష్టిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కట్టడాలు ఎవరివైనా సరే... హైడ్రా కూల్చివేస్తోంది. నిన్న అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్ ను నేలమట్టం చేయడం అందుకు ఉదాహరణ.

తాజాగా, ఇప్పటివరకు కూల్చివేసిన నిర్మాణాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా నివేదిక సమర్పించింది. నిన్నటివరకు 18 ప్రాంతాల్లో కూల్చివేతలు నిర్వహించినట్టు నివేదికలో వెల్లడించింది. మొత్తం 43.94 ఎకరాలు ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్ సెంటర్ ను కూడా కూల్చివేసినట్టు హైడ్రా పేర్కొంది.

కూల్చివేసిన నిర్మాణాల్లో ప్రొ కబడ్డీ లీగ్ యజమాని అనుపమకు చెందిన భవనం, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావుకు చెందిన నిర్మాణం కూడా ఉందని తన నివేదికలో

వివరించింది. మంథని బీజేపీ నేత సునీల్ రెడ్డి నిర్మాణం, ఓ ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ కు చెందిన ఐదంతస్తులు భవనం, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా భవనం, నందగిరి హిల్స్ లో ఎమ్మెల్యే దానం నాగేందర్ మద్దతుదారుడికి చెందిన నిర్మాణాన్ని, కాంగ్రెస్ నేత పళ్లంరాజు సోదరుడి నిర్మాణాన్ని, చింతల్ లో బీఆర్ఎస్ నేత రత్నాకరం సాయిరాజు షెడ్డును కూడా కూల్చివేసినట్టు తెలిపింది.

